
జిల్లా కేంద్రంలోని శివాలయంలో భక్తుల రద్దీ

ఓం నమః శివాయ

- ఘనంగా మహాశివరాత్రి పర్వదినం
- శివ నామస్మరణలతో మార్మోగిన ఆలయాలు
- భక్తుల ప్రత్యేక పూజలు, అభిషేకాలు

పెద్దపల్లి కల్చరల్, మార్చి 8 : మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా శివనామ స్మరణతో ఆలయాలు మార్మోగాయి. జిల్లా కేంద్రంలోని ఆలయాల్లో భక్తులతో ఆలయాల వద్ద సందడి నెలకొంది. శివాలయం, సాయిబాబ, సంతోషిమాత ఆలయం వద్ద భక్తులు బారులు తీరారు. శుక్రవారం సాయంత్రం జరిగే జాగరణకు భక్తులకు ఆలయాల వద్ద సౌకర్యాలను మెరుగుపరిచారు. ఆలయాలకు ప్రజాప్రతినిధులతో పాటు అధికారులు, నాయకులు, భక్తులు పెద్దసంఖ్యలో తరలివచ్చారు. శివాలయంలో ఎమ్మెల్యే చింతకుంట విజయరమణరావు, హనుమాన్ ఆలయంలో జరిగిన కార్యక్రమాలకు మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి దంపతులు పాల్గొని స్వామివారికి అభిషేకం నిర్వహించారు.

పెద్దపల్లి రూరల్ : మండలంలోని పాలితం, రాగినేడు, కొత్తపల్లి, పెద్దకల్వల, కొత్తపల్లి, కనగర్తి, ముత్తారం, గౌరెడ్డిపేట తదితర గ్రామాల్లోని ఆలయాల్లో భక్తులతో కిటకిటలాడాయి. రాగినేడులోని స్వయంభూ శ్రీనాగలింగేశ్వరస్వామి ఆలయంలో తెలంగాణ పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ కోలేటి దామోదర్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. బ్రాహ్మణపల్లికి చెందిన పడాల స్వామిగౌడ్ దంపతులు ఆలయానికి వచ్చిన భక్తులకు అన్నదానం నిర్వహించారు. పాలితంలోని శ్రీరాజరాజేశ్వరస్వామి ఆలయంలో శివ కల్యాణం నిర్వహించారు. బీఎస్పీ నాయకురాలు దాసరి ఉష పాల్గొన్నారు. ముత్తారంలోని ముక్తేశ్వరస్వామికి భక్తులు అభిషేకాలు, అర్చనలు నిర్వహించారు. కొత్తపల్లి, పెద్దకల్వల తదితర గ్రామాల్లోని ఆలయాల్లోనూ ప్రత్యేక పూజలు నిర్వహించారు.

సుల్తానాబాద్ : సుల్తానాబాద్ పట్టణంలోని శివాలయంలో శివపార్వతుల కల్యాణోత్సవాన్ని కన్నులపండువగా నిర్వహించారు. మున్సిపల్ చైర్‌పర్సన్ గాజుల లక్ష్మీరాజమల్లు, ఆలయ చైర్మన్ అల్లంకి సత్యనారాయణ భాగ్యలక్ష్మి దంపతులు కల్యాణోత్సవంలో పాల్గొన్నారు. భక్తులు పెద్ద ఎత్తున కల్యాణోత్సవాన్ని తిలకించి, మొక్కులు సమర్పించుకున్నారు. కమిటీ మెంబర్లు రవీందర్‌గౌడ్, గందె రాజు, లింగమూర్తి, శ్రీలత తదితరులు పాల్గొన్నారు. చైర్‌పర్సన్‌ను ఆలయ చైర్మన్, డైరెక్టర్లు ఘనంగా సన్మానించారు. ఆలయ కార్యవర్గాన్ని లక్ష్మీరాజమల్లు సన్మానించారు.

ధర్మారం : మండలంలోని ఆలయాల్లో తెల్లవారుజామున నుంచే పెద్ద సంఖ్యలో భక్తులు మొక్కులు చెల్లించుకున్నారు. భక్తులతో ఆలయాలు కిటకిటలాడాయి. ఉదయం జగిత్యాల జిల్లా రాయపట్నం వద్ద గోదావరి నదిలో స్నానాలరించిన భక్తులు ఆలయాల్లో పూజలు చేశారు. గతంలోకంటే ఈసారి ఆలయాల్లో పెరిగిన భక్తుల సంఖ్యకు అనుగుణంగా నిర్వాహకులు ఏర్పాట్లు చేశారు. మండలంలోని రచ్చపల్లి సాంబమూర్తి, నందిమేడారం అమరేశ్వర స్వామి ఆలయంలో శివుడికి మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్-స్నేహలత దంపతులు ప్రత్యేక పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. ఆయన వెంట ఎంపీపీ ముత్యాల కరుణశ్రీ, జిల్లా సహకార సంఘాల చైర్మన్ ముత్యాల బలరాంరెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కోమటిరెడ్డి బుచ్చిరెడ్డి, బీఆర్‌ఎస్ అధ్యక్షుడు రాచూరి శ్రీధర్, నాయకులు ఉన్నారు. నందిమేడారంలో మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్-స్నేహలత, ఎంపీపీ ముత్యాల కరుణశ్రీ-బలరాంరెడ్డి దంపతులను ఆలయ కమిటి అధ్యక్షుడు చిప్ప మణిశర్మ సత్కరించారు. అలాగే నందిమేడారం అమరేశ్వరస్వామి, రచ్చపల్లి సాంబమూర్తి ఆలయంలో ప్రభుత్వ విప్, ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు. అమరేశ్వరస్వామి ఆలయంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు మణిశర్మ ఆధ్వర్యంలో అడ్లూరి లక్ష్మణ్‌కుమార్‌ను సన్మానించారు. ఆయనకు పూజారులు తీర్థ ప్రసాదాన్ని అందించారు.

ముత్తారం : మండలంలోని మచ్చుపేట గ్రామపంచాయతీ పరిధి బగుళ్లగుట్టల్లో మండలంతో పాటు వివిధ ప్రాంతాల నుంచి భక్తుల తరలివచ్చారు. పుణ్యస్నానాలు చేసి అక్కడేఉన్న దేవతా మూర్తులకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. పెద్దఎత్తున వచ్చిన భక్తులకు కాంగ్రెస్ నాయకులు పండ్లు, తాగునీరు పంపిణీ చేశారు.

కోల్‌సిటీటౌన్ : గోదావరిఖనిలో మహాశివరాత్రి వేడుకలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. తెల్లవారుజామున 3గంటల నుంచి శివాలయాల్లో ప్రత్యేక పూజలు, రుద్రాభిషేకాలు ప్రారంభమయ్యాయి. ఉదయం నుంచి భక్తులు గోదావరిలో పుణ్యస్నానాలు ఆచరించి శివాలయాల్లో దర్శనం చేసుకున్నారు. శివాలయాలు కిటకిటలాడాయి. కోదండ రామాలయంలోని శివాలయంలో ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. అర్ధరాత్రి లింగోద్భవ కార్యక్రమం సందర్భంగా ప్రత్యేక అభిషేకాలు చేశారు. జనగామలోని త్రిలింగ రాజరాజేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక అభిషేకాలు, అర్చనలు నిర్వహించారు. మార్కండేయకాలనీలో, పవర్‌హౌస్‌కాలనీలోని శివాలయంలో ప్రత్యేక పూజలు, అభిషేకాలు చేశారు. జనగామ త్రిలింగ రాజరాజేశ్వరస్వామి ఆలయంలో రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ దంపతులు ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ కమిటీ చైర్మన్, సభ్యులు మక్కాన్‌సింగ్ దంపతులకు ఘనస్వాగతం పలికారు. మంత్రోచ్ఛరణల మధ్య మక్కాన్‌సింగ్ దంపతులు శివలింగానికి అభిషేకం చేశారు. కోదండ రామాలయం, శివాలయం, ఐబీకాలనీలోని శివాలయం, అంతర్గాం మండలంలోని బుగ్గ రామలింగేశ్వరస్వామి ఆలయాలలో ప్రత్యేక పూజలు చేశారు. ఎమ్మెల్యే వెంట కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు. కాగా, శుక్రవారం రాత్రి గోదావరిఖని కోదండ రామాలయంలోని పార్వతీ రాజరాజేశ్వరస్వామి ఆలయంలో శివపార్వతుల కల్యాణోత్సవం కన్నులపండువగా నిర్వహించారు. ఈ కల్యాణోత్సవానికి భక్తులు హాజరై తిలకించారు. ఆలయ కార్యనిర్వాహణాధికారి ముద్దసాని శంకర్ ఆధ్వర్యంలో సిబ్బంది భక్తులకు ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లుచేశారు. మార్కండేయకాలనీలోని శివాలయంలో రాత్రి శివపార్వతుల కల్యాణోత్సవం వైభవంగా నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో హాజరై తిలకించారు.

పాలకుర్తి : మండలం పరిధిలోని పలు గ్రామాల్లోని పలు ఆలయాలు శివనామస్మరణతో మార్మోగాయి. ఆలయాల్లో ప్రత్యేక పూజలు, అన్నదాన కార్యక్రమాలను చేపట్టారు. రామగుండం ఎమ్మెల్యే రాజ్‌ఠాకూర్ మక్కాన్‌సింగ్, డిసీసీ ప్రధానకార్యదర్శి సూర సమ్మయ్యలు బుగ్గరామ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఎమ్మెల్యేకు ఘనస్వాగతం పలికి గజమాలతో సత్కరించారు. బసంత్‌నగర్ మాజీ సర్పంచ్ కట్టెకోల వేణుగోపాల్‌రావు, ఎంపిటీసి పాత భాగ్యలక్ష్మి రవిందర్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ముక్కెర శ్రీనివాస్‌గౌడ్, కొత్తపల్లి మాజీ సర్పంచ్ మల్లెత్తుల శ్రీనివాస్ తదితరులున్నారు.


జనగామ ఆలయంలో స్వామివారి కల్యాణంలో పాల్గొన్న ఎమ్మెల్యే

కాల్వశ్రీరాంపూర్ : మండలంలోని ఆయా గ్రామాల్లోని దేవాలయాల్లో శుక్రవారం శివరాత్రి వేడుకలు ఘనంగా జరిగాయి. వేద మంత్రోచ్ఛరణతో శివపార్వతుల కళ్యాణం వైభవంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని పాండవుల గుట్టపై ఉన్న జగత్ మహామునేశ్వరస్వామి ఆలయంలో శ్రీపోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి కళ్యాణం, హరిహర దేవాలయంలో శివపార్వతుల కళ్యాణం, కునారం, పెగడపల్లి, గంగారం, మీర్జంపేట, మంగపేట, వెన్నంపల్లి, పందిళ్ల తదితర గ్రామాల్లో శివపార్వతుల కళ్యాణం నిర్వహించారు. అనంతరం దేవాలయాల్లో హరికథ కాలక్షేపం నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ గోపగోని సారయ్యగౌడ్ పాల్గొన్నారు.

అంతర్గాం : మండల పరిధిలోని గోలివాడ శివారు గోదావరితీరంలో శుక్రవారం భక్తులు పుణ్య స్నానాలు ఆచరించారు. గంగమ్మతల్లికి హారతి ఇచ్చారు. ఇసుకతో శివలింగాలను ఏర్పాటుచేసి పసుపు, కుంకుమ సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. శ్రీకాశీవిశ్వనాథ ఆలయంలో స్వామివారిని దర్శించుకుని పూజలు నిర్వహించారు. గోదావరి వద్ద ట్రాఫిక్ స్తంభించకుండా ఎస్‌ఐ వెంకటస్వామి ఆధ్వర్యంలో చర్యలు చేపట్టారు. కుందనపల్లి శివారు శ్రీబుగ్గ రామలింగేశ్వరస్వామి ఆలయంలో, రాయదండి చిలుకల రామేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించగా తరలివచ్చిన భక్తులు దర్శించుకుని మొక్కులు చెల్లించారు.

యైటింక్లయిన్‌కాలనీ : శివరాత్రి పర్వదినోత్సవాన్ని కాలనీవాసులు భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. తెల్లవారు నుంచే స్థానిక విశ్వకర్మ శివాలయం, మారేడుపాకలోని నాగులమల్లికార్జునస్వామి దేవాలయాలకు భక్తులు వెళ్లి శివుణ్ణి దర్శించుకున్నారు. విశ్వకర్మ దేవాలయంలో శివపార్వతులతోపాటు వీరబ్రహ్మేంద్ర స్వామి వివాహం జరిపించారు. గణపతిపూజ, రుద్రాభిషేకం, లింగార్చన వంటి పూజాకార్యక్రమాల్లో పాల్గొని తెల్లవారు జాము వరకు భజన, జాగరల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

జూలపల్లి : మండల కేంద్రంతో పాటు అన్ని గ్రామాల్లోను మహాశివరాత్రి వేడుకలను భక్తి శ్రద్దలతో జరుపుకున్నారు. జూలపల్లి, వడుకాపూర్, పెద్దాపూర్ ఆయాగ్రామాల్లోని శివాలయాల్లో శివపార్వతుల కల్యాణ వేడుకలను కన్నుల పండువగా నిర్వహించారు. ఈకార్యక్రమంలో ఆయా గ్రామాల నాయకులు, ప్రజలు పలువురు పాల్గోన్నారు.

ఎలిగేడు : మండలంలోని రాములపల్లిలోని నాగలింగేశ్వరస్వామి ఆలయంలో శివపార్వతుల కల్యాణ మహోత్సవం కన్నుల పండువగా జరిగింది. ధూళికట్ట, సుల్తాన్‌పూర్, ఎలిగేడు, నర్సాపూర్, శివపల్లి తోట గ్రామాల్లో శివరాత్రి వేడుకలు నిర్వహించారు. మాజీ సర్పంచ్‌లు హర్షణపల్లి వెంకటేశ్వర్‌రావు, బూర్ల సింధూజ, గొల్లె కావేరి, పెద్దశ్ల ఐలయ్యలున్నారు.

ఓదెల : భ్రమరాంబ మల్లిఖార్జునస్వామి క్షేత్రంతోపాటు మండలంలోని పొత్కపల్లి, మడక, కనగర్తి, కొలనూర్, ఉప్పరపల్లి, గుంపుల రామభద్ర ఆలయాల్లో శుక్రవారం శివరాత్రి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మల్లిఖార్జునస్వామి ఆలయంలో సినీ నటి కరాటే కళ్యాణి ఆధ్వర్యంలో హరికథ విభావరిని నిర్వహించారు. పలువురు భక్తులు భజనలు నిర్వహించిన అనంతరం మల్లికార్జునస్వామికి స్వామివారికి బిల్వాపత్రి సమర్పించారు. కార్యక్రమంలో చైర్మన్ మేకల మల్లేషం, ధర్మకర్తలు కనికిరెడ్డి సతీష్, రమేష్, మ్యాడగోని శ్రీకాంత్, అరెల్లి మొండయ్య, కర్రె కుమారస్వామిలతో పాటు పలువురు పాల్గొన్నారు.

మంథని : మహాశివరాత్రి సందర్భంగా భక్తులంతా మంథని తీరంలోని పవిత్ర గోదావరినది స్నానాల కోసం, శివాలయాల్లో అర్చనలు, అభిషేకాల కోసం పోటెత్తారు. స్థానిక శ్రీభిక్షేశ్వరాలయంలో, శ్రీఓంకారేశ్వరాలయంలో, టీసీకట్ట శ్రీహనుమాన్ ఆలయాల్లో మంత్రి శ్రీధర్‌బాబు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం నదితీరంలోని శ్రీహనుమాన్, శ్రీ గౌత మేశ్వర, శ్రీసీతారామాలయం, శ్రీషిర్డీసాయి, శ్రీసరస్వతీ మాత ఆలయాలతో పాటు పట్టణంలోని శ్రీలేశ్వరసిద్ధేశ్వర, శ్రీభిక్షేశ్వర, శ్రీఓంకారేశ్వర, శ్రీలక్ష్మీనారాయణస్వామి, శ్రీసూరభాండేశ్వరస్వామి ఆలయాల్లో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీభిక్షేశ్వరాలయంలో స్వామివారికి ఏకాదశ మహాన్యాసక రుద్రాభిషేకాన్ని వేదపండితులు నిర్వహించారు. ప్రత్యేక అభిషేకం, పూజలు నిర్వహించారు. పట్టణంలోని పలు శివాలయాలను విద్యుత్ దీపాలంకరణలో ఆలంకరించారు. ఓంకారేశ్వర, శ్రీలేశ్వర-సిద్ధేశ్వరాల యాల్లో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన వేదికలపై రాత్రి ఆది దంపతులు శివ పార్వతుల కళ్యాణాన్ని శాస్త్రోక్తంగా వేదపండితులు దుద్దిళ్ళ మారుతి ఆధ్వర్యంలో రాత్రి వైభవంగా నిర్వహించారు. కళ్యాణ దాతలుగా లోకే సతిదేవీ-సుధాకర్‌రావు, కొమురవెళ్లి సునీత-విజయ్‌కుమార్ దంపతులు వ్యవహరించారు. భక్తులు కళ్యాణోత్సవాన్ని తిలకించారు. శ్రీలేశ్వర-సిద్ధేశ్వరాలయంలో స్వామి-అమ్మవారి కళ్యాణానికి వచ్చిన భక్తులకు ఇబ్బందులు కలగకుండా లోకే రాధాకిషన్‌రావు, కుటుంబసభ్యులు చర్యలు తీసుకున్నారు. భక్తులకు ప్రసాదాన్ని పంపిణీ చేశారు.

కాగా, మహాశివరాత్రి సందర్భంగా గోదావరినదిలో పుణ్య స్నానాలు, శైవ క్షేత్రాల్లో శివుడికి ప్రత్యేక అభిషేకాలు, అర్చన కోసం మంథనికి తరలి వచ్చిన భక్తులకు పలు సంస్థలు సేవ చేసి తరించాయి. మాజీ ఏఎంసీ చైర్మన్‌ఉప్పట్ల సంతోషిణీ-శ్రీనివాస్‌ల ఆధ్వర్యంలో చల్లా ప్యాకెట్ల పంపిణీని మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్‌బాబు ప్రారంభించారు.

మంథని రూరల్: మండలంలోని ఖానాపూర్ శివారులోని రుద్రపాద వద్ద వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు గోదావరినదిలో భక్తులు శనివారం పుణ్యస్నానాలు ఆచరించారు. తీరంలో శ్రీగణపతి, శివ, పార్వతులతో పాటు ఇతర దేవతా విగ్రహాలకు ప్రత్యేక పూజలు చేశారు. ఖానాపూర్‌లోని శ్రీరుద్రేశ్వర క్షేత్రంలో శివపార్వతుల కళ్యాణాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. మండలంలోని గాజులపల్లి శ్రీసంతాన నాగేంద్రస్వామి, సిరిపురం మిట్ట మల్లన్న దేవాలయం, ఆరెందలోని బాల విశ్వనాథ స్వామి దేవాలయాల్లో, గుంజపడుగులోని పలు దేవాయాల్లో శివరాత్రి వేడుకలు ఘనంగా జరిగాయి.

రామగిరి : మండలంలోని కల్వచర్ల, పన్నూరులోని కన్యక పరమేశ్వరీ ఆలయంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఆలయా ప్రాంగణంలో ప్రత్యేకంగా ఆలంకరించి ఏర్పాటుచేసిన మండపాల్లో శివపార్వతుల ఉత్సవమూర్తులకు వేదపండితుడు రామ్‌శర్మ విశేష పూజల మధ్య కన్నులపండువగా కల్యాణం జరిపించారు.

కళ్యాణ్‌నగర్ : గోదావరిఖని జనగామ త్రిలింగ రాజరాజేశ్వర దేవాలయంలో శుక్రవారం రాత్రి శివుని కళ్యాణ మహోత్సవంలో రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్, మనాలి దంపతులు పాల్గొన్నా రు. ఆలయ అర్చకులు రమేష్ ఆధ్వర్యంలో శివ కళ్యాణాన్ని ఘనంగా నిర్వహించారు. అనంతరం పల్లకి సేవలో వారు పాల్గొన్నారు.


గోదావరిఖనిలో కల్యాణం నిర్వహిస్తున్న వేదపండితులు


రచ్చపల్లిలో ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ పూజలు..


పెద్దపల్లి శివాలయంలో ఎమ్మెల్యే విజయరమణారావు పూజలు


ఓదెలలో స్వామివారల ఊరేగింపు


జనగామ శివాలయంలో ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ పూజలు


జిల్లా కేంద్రంలో మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి పూజలు


సుల్తానాబాద్‌లో కల్యాణం..


కాల్వశ్రీరాంపూర్‌లో శివ కల్యాణంలో పాల్గొన్న భక్తులు


నంది మేడారంలో మాజీ మంత్రి ఈశ్వర్ పూజలు


రాగినేడులో కోలేటి దామోదర్ పూజలు..

సుందిళ్ల బ్యారేజీని సందర్శించిన ఎన్‌డీఎస్‌ఏ టీం

- వివిధ అంశాలపై ఆరా తీసిన బృందం సభ్యులు


బ్యారేజీ మ్యాపులను పరిశీలిస్తున్న ఎన్‌డీఎస్‌ఏ టీం


బ్యారేజీ పిల్లర్లను పరిశీలిస్తున్న ఎన్‌డీఎస్‌ఏ టీం

మంథని/మంథనిరూరల్, మార్చి 8: కాళేశ్వరం ప్రాజెక్టు పరిధిలో భాగంగా నిర్మించిన సుందిళ్ల బ్యారేజీని నేషనల్ డ్యాం సేఫ్టీ అథారిటీ బృందం శుక్రవారం సాయంత్రం పరిశీలించింది. మేడిగడ్డ బ్యారేజీ దెబ్బతిన్న నేపథ్యంలో కాళేశ్వరం ప్రాజెక్టుపై అధ్యయనం చేయటానికి సీడబ్ల్యూసీ మాజీ చైర్మన్ చంద్రశేఖర్ అయ్యర్ ఆధ్వర్యంలో ఆరుగురు సభ్యుల బృందం ఉదయం సుందిళ్ల బ్యారేజీకి కింది భాగంలోగల భూపాలపల్లి జిల్లా పరిధిలోని అన్నారం బ్యారేజీని పరిశీలించిన అనంతరం మధ్యాహ్నం 2గంటలకు మండలంలోని సిరిపురం సమీపంలోని సుందిళ్ళ బ్యారేజీని సందర్శించి ప్రత్యేకంగా పరిశీలించారు. ప్రత్యేక వాహనాల్లో సుందిళ్ల బ్యారేజ్ వద్దకు చేరుకున్న ఎన్‌డీఎస్‌ఏ టీం బ్యారేజీ సమీపంలోని క్యాంపు ఆఫీసులో భోజనంచేశారు. అనంతరం బ్యారేజీకి సంబంధించిన ఇరిగేషన్ అధికారులతో సమావేశమై పలు అంశాలపై ప్రత్యేకంగా సమీక్షించారు. 2022లో కురిసిన భారీవర్షాలు వచ్చినప్పుడు బ్యారేజీకి ఎంత వరద వచ్చింది, అప్పుడు ఎన్ని గేట్లు తెరిచారు, బ్యారేజీకి కుడి వైపుగల సెఫ్టీ వాల్‌పై నీళ్లు ఎందుకు వచ్చాయి, తదితర అంశాల గురించి తెలుసుకున్నారు. అలాగే 2023వర్షాకాలం సీజన్‌లో శ్రీపాద ఎల్లంపల్లి బ్యారేజీ నుంచి దిగువకు అత్యధికంగా వదిలి పెట్టిన వరద నీరు ఎంత, క్యాచ్‌మెంట్ ఏరియా నుంచి వచ్చిన వరద నీరు ఎంత, ఆ సమయంలో బ్యారేజీ గేట్లను క్రమంగా తెరిచారా? లేక ఓపెన్ బ్యారేజీ ఫ్రీ చేశారా? అని సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. గత ఏడాది అత్యధికంగా 9 లక్షల క్యూసెక్కుల వరకు వరద వచ్చిందని, అప్పుడు గేట్లన్నీ పూర్తిగా తెరిచి ఓపెన్ ఫ్రీగా ఉంచామని నీటి పారుదల శాఖాధికారులు ఎన్‌డీఎస్‌ఏ బృందానికి వివరించినట్లు సమాచారం. 2022లో వచ్చిన వరద ఉధృతిని పరిగణనలోకి తీసుకుని 4 లక్షల క్యూసెక్కుల వరద వచ్చినప్పటి నుంచే బ్యారేజీ ఓపెన్ ఫ్రీ పెట్టామని చెప్పారని సమాచారం. అనంతరం బ్యారేజ్‌కి సంబంధించిన ఫొటో ప్రదర్శనను టీం తిలకించారు. బ్యారేజీ కింద ఉన్న పిల్లర్ల వద్దకు చేరుకున్న బృందం 33, 46, 47, 48, 49,50 పిల్లర్లను, గేట్లను ప్రత్యేకంగా పరిశీలించారు.ఎక్కడైనా పిల్లర్లు పగుళ్లు బారాయా, గేట్ల పైన ఏమైనా పగుళ్లు ఉన్నాయా, పిల్లర్ల కింద ఉన్న బేస్‌ను పరిశీలించారు. పిల్లర్ల గోడలను కొద్దిగా తవ్వి పరిశీలించారు.బ్యారేజీ గేట్ల ముందు కింద కోతకు గురికాకుండా వేసిన రాఫ్టలను పరిశీలించారు.వాటిలో కొన్ని కుంగినట్లుగా గుర్తించారు. అనంతరం వాహనాల్లో బ్యారేజీ పైకి వచ్చి కింద నిల్వ ఉన్న నీళ్లను పరిశీలించారు. బ్యారేజీ పైన సుందిళ్ల బ్యారేజీకి సంబంధించిన మ్యాపులను పరిశీలించారు. అనంతరం ఎన్‌డీఎస్‌ఏ టీం సాయంత్రం 5-15 గంటల సమయంలో బ్యారేజీ వద్ద నుంచి వెళ్లిపోయారు. డ్యామ్ సేఫ్టీకి సంబంధించి వారు పరిశీలించిన వివరాలను, అంశాలను మీడియాకు వెల్లడించడానికి అధికారుల బృందం నిరాకరించింది.

డెంగ్యూతో ఒకరి మృతి


రాములు(ఫైల్)

కోనరావుపేట, మార్చి 8: రాజన్నసిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండలం ధర్మారంగ్రామానికి చెందిన పిట్టల రాములు (55) అనే వ్యక్తి డెంగ్యూతో శుక్రవారం హైదరాబాద్‌లో చికిత్స పొందుతూ మృతిచెందారు. కుటుంబసభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. ధర్మారం గ్రామానికి చెందిన పిట్టల రాములు రెండురోజులుగా జ్వరంతో బాధపడుతున్నాడు. గురువారం రాజన్నసిరిసిల్ల జిల్లా కేంద్రంలోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చూపించగా రక్తకణాలు తగ్గాయని, డెంగ్యూ లక్షణాలు ఉన్నాయని కరీంనగర్‌కు తరలించారు. కరీంనగర్ వైద్యులు పరీక్షించి పరిస్థితి విషమంగా ఉందని హైదారాబాద్‌లోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించాలని కుటుంబసభ్యులకు సూచించా రు. ఆస్పత్రిలో చికిత్స పొందుతూ శుక్రవారం మృతిచెందాడు. మృతుడికి భార్య రేణుకు, కూతురు రమ్య, కుమారులు శ్రీకాంత్, ప్రశాత్‌లుఉన్నారు.

కుక్కల దాడిలో మేకల మృతి

కోనరావుపేట, మార్చి 8: కోనరావుపేట మండలం కొండాపూర్‌లో కుక్కలు దాడి చేసి గొర్రె, మేక పిల్లలను చంపివేశాయి. కొండాపూర్ గ్రామానికి చెందిన బెదిరే రాములుకు చెందిన మేక, గొర్రె పిల్లలను ఇంటి వద్దనే కంచే వేసి అందులో ఉంచి మేక, గొర్రెలను మేత కోసం తీసుకవెళ్లాడు. శుక్రవారం రాత్రి ఇంటికి తిరిగి వచ్చి చూసేసరికి నాలుగు గొర్రెలు, 5 మేక పిల్లలను కుక్కలు దాడి చేసి చంపివేశాయి. కుక్కల దాడిలో మృతిచెందిన మేకలను చూసి భోరున విలపిస్తూ రూ లక్ష వరకు నష్టం వాటిల్లిందని ప్రభుత్వం అదుకోవాలని వేడుకుంటున్నారు.

అడవి నుంచి జనంలోకి వచ్చిన దుప్పి


దుప్పిని కాపాడిన గ్రామస్థులు

కోనరావుపేట, మార్చి 8: ఓ చుక్కల దుప్పి దాహార్తిని తీర్చుకోవడం కోసం అడవి నుంచి గ్రామ శివారులోకి వచ్చింది. దుప్పిని చూసిన కుక్కలు వెంట పడి తరమగా కోనరావుపేట గ్రామంలోకి చేరింది. వెంటనే గమనించిన గ్రామస్థులు దుప్పిని పట్టుకోని కుక్కల ను చెదరగోట్టి దాని దాహార్తిని తీర్చి అటవీ ప్రాంతంలో వదిలివేశారు.

రేపు ఉమ్మడి జిల్లా ఫుట్‌బాల్ జట్టు ఎంపిక

కరీంనగర్‌స్పోర్ట్స్, మార్చి 8: ఉమ్మడి జిల్లాస్థాయి సీనియర్ పురుషుల ఫుట్‌బాల్ జట్టు ఎంపిక పోటీలను ఆదివారం ఉదయం 8 గంటలకు గోదావరిఖని సింగరేణి స్టేడియంలో నిర్వహిస్తున్నట్లు జిల్లా ఫుట్‌బాల్ అసోసియేషన్ సెక్రెటరీ డబ్ల్యూ గణపతి తెలిపారు. ఉమ్మడి జిల్లాలోని ఆసక్తికల క్రీడాకారులు పాల్గొనా లన్నారు. ప్రతిభ చాటిన క్రీడాకారులను రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక చేస్తామన్నారు.

బావిలో పడి ఒకరి మృతి

కొడిమ్యాల, మార్చి 8: మండలంలోని నాచుపల్లి గ్రామానికి చెందిన సిరిమల్ల దేవయ్య(58)అనే వ్యక్తి మతిస్థిమితం లేక మండలంలోని తిప్పయ్యపల్లి గ్రామ శివారులో గల బావి పక్కన వేప పుల్లను తెంపటానికి వెళ్లి ప్రమాదవశాత్తు అందులో పడి మృతి చెందినట్లు ఎస్సై ఎస్.సందీప్ తెలిపారు. ఎస్సై తెలిపిన వివ రాల మేరకు దేవయ్యకు కొంత కాలంగా మతి స్థిమితం సరిగా లేని కారణంగా ఈ నెల 7న ఇంటి నుంచి వెళ్లిపోయాడు. ఈత రాని కారణంగా కాలు జారి బావిలో పడి మృతి చెందాడని ఎస్సై తెలిపారు. మృతుని భార్య సిరిమల్ల లక్ష్మి ఫిర్యాదు మేరకు శుక్రవారం కేసు నమోదు చేసినట్లు తెలిపారు.


పట్టు వస్త్రాలు సమర్పిస్తున్న ప్రతినిధులు


ఏర్పాట్లను తెలుసుకుంటున్న కలెక్టర్


కోడె మొక్కు చెల్లించుకుంటున్న భక్తులు

శంభోశంకర

- శివనామ స్మరణతో మార్మోగిన రాజన్న క్షేత్రం
- వేములవాడలో కన్నుల పండువగా మహాశివరాత్రి వేడుకలు
- స్వామివారికి మహాలింగార్చన, మహా న్యాసపూర్వక ఏకాదశ రుద్రాభిషేకం

వేములవాడ, మార్చి 8: వేములవాడ రాజరాజేశ్వరస్వామివారి క్షేత్రంలో మహాశివరాత్రి పర్వదిన వేడుకలు శుక్రవారం అత్యంత వైభవంగా జరిగాయి. ఆపదమొక్కుల దేవుడు రాజరాజేశ్వరస్వామివారి పుణ్యక్షేత్రం మహాశివరాత్రి సందర్భంగా శివనామ స్మరణతో మార్మోగింది. మహాశివరాత్రి పర్వదినం రోజున భక్తులు తమ ఇష్టదైవమైన రాజరాజేశ్వరస్వామివారిని దర్శించుకుని తరించారు. ఉదయం నుంచి ఉపవాసం పాటించి రాత్రంతా జాగరణ చేశారు. రాజన్న క్షేత్రంలో అత్యంత ప్రధానమైన మహాశివరాత్రి జాతర మహోత్సవాల సందర్భంగా రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలతో పాటు మహారాష్ట్ర, ఛత్తీస్‌గఢ్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు వేములవాడకు తరలి వచ్చారు. ఈ సందర్భంగా వారు ఆలయ కల్యాణకట్టలో తలనీలాలు సమర్పించి ధర్మగుండంలో పవిత్ర స్నానాలు ఆచరించారు. అనంతరం సర్వదర్శనం, ప్రత్యేక దర్శనం క్యూలైన్ల ద్వారా ఆలయంలోకి చేరుకుని రాజరాజేశ్వరస్వామివారిని దర్శించుకున్నారు. స్వామివారికి కోడెమొక్కును చెల్లించుకున్నారు. పెద్దసంఖ్యలో భక్తులు రాజరాజేశ్వరస్వామి వారికి నిలువెత్తు బంగారం (బెల్లం) సమర్పించి పప్పు బెల్లాలు పంచిపెట్టారు. రద్దీ అధికంగా ఉండడంతో స్వామి వారి దర్శనం కోసం భక్తులు గంటల కొద్దీ క్యూలైన్లలో నిరీక్షించాల్సి వచ్చింది.

● ఘనంగా మహాన్యాసపూర్వక రుద్రాభిషేకం..

మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా వేములవాడ రాజరాజేశ్వరస్వామివారికి మహన్యాసపూర్వక ఏకాదశ రుద్రాభిషేకం అత్యంత ఘనంగా నిర్వహించారు. ఆలయ స్థానాచార్యులు అప్పాల భీమాశంకర్ నేతృత్వంలో శుక్రవారం రాత్రి 11-35 గంటలకు లింగోద్భవ సమయంలో ఋత్విజులు, వేదపండితులు, అర్చకులు స్వామివారికి మహన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం ఘనంగా నిర్వహించారు. అంతకుముందు సాయంత్రం 6-05 గంటల నుంచి స్వామివారి కల్యాణమండపంలో మహాలింగార్చన అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా లింగాకారంలో అమర్చిన దీపాలను వెలిగించి పూజలు నిర్వహించారు. మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా ప్రత్యేక పూజలందుకున్న సమయంలో రాజరాజేశ్వర స్వామివారిని లక్షలాది మంది భక్తులు దర్శించుకుని తరించగా, వేలాది మంది భక్తులు జాగరణ పాటించారు. ఆలయ పరిసరాలు, గుడిచెరువు ప్రాంగణంలోని బహిరంగప్రదేశంలో రోజంతా ఉపవాసం ఉండి మట్టితో శివలింగాలు, ప్రమిదలు రూపొందించి దీపాలు వెలిగించారు. నైవేద్యం సమర్పించి, రాత్రంతా మెలకువతో ఉండి స్వామివారిని కొలిచి తరించారు.



కాంతులీనుతున్న రాజన్న ఆలయం

భక్తులు స్వామివారికి నిలువెత్తు బంగారం (బెల్లం) పంచిపెట్టారు. స్థానిక శాసనసభ్యుడు, రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ఆలయ పరిసరాలు కలియతిరుగుతూ ఉత్సవాల ఏర్పాట్లపై భక్తులను అడిగి తెలుసుకున్నారు. కలెక్టర్ అనురాగ్ జయంతి నేతృత్వంలో అదనపు కలెక్టర్ పూజారి గౌతమి, భీమ్యానాయక్, ఆర్డీవో ఎస్ రాజేశ్వర్, ఆలయ ఈవో డి కృష్ణప్రసాద్, తహసీల్దార్ మహేశ్ ఏర్పాట్లు పర్యవేక్షించారు. మహాశివరాత్రి సందర్భంగా ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, జడ్పీ చైర్‌పర్సన్ న్యాలకొండ అరుణ, కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ తదితరులు స్వామివారిని దర్శించుకున్నారు.

● శృంగేరి శారదాపీఠం తరపున పట్టువస్త్రాల సమర్పణ..

మహాశివరాత్రి సందర్భంగా రాజరాజేశ్వరస్వామి వారికి శృంగేరి శారదా పీఠం తరపున పట్టు వస్త్రాలు అందజేశారు. శృంగేరి ఆస్థాన పండితులు వ్యాసోజుల రాధాకృష్ణశర్మ పట్టు వస్త్రాలు తీసుకురాగా, ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ స్వామివారికి అందజేసి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం రాధాకృష్ణశర్మకు ఆలయ ఈవో కృష్ణప్రసాద్ తీర్థ ప్రసాదాలు అందజేశారు.


భక్తులతో మాట్లాడుతున్న ఎస్పీ అఖిల్ మహాజన్


యాత్రికుల వాహనాలు


దర్శనం కోసం వెళ్తున్న శివస్వాములు


ధర్మగుండంలో స్నానాలు ఆచరిస్తున్న భక్తులు


వేములవాడలో భక్తుల సందడి


చలువ పందిళ్ల కింద సేద తీరుతున్న భక్తులు


భక్తులకు పండ్లు అందజేస్తున్న వలంటీర్లు


తలనీలాలు సమర్పిస్తున్న భక్తులు

హోరాహోరీగా ఎడ్లబండ్ల పోటీలు

- భారీ ఎత్తున తరలివచ్చిన ప్రజలు
- విజేతలకు బహుమతులు అందజేసిన నిర్వాహకులు

జగిత్యాల, మార్చి8: జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలం రాపల్లె శ్రీరాజరాజేశ్వర స్వామి దేవాలయం వద్ద మహాశివరాత్రి జాతర సందర్భంగా శుక్రవారం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఎడ్లబండ్ల పోటీలు హోరాహోరీగా సాగాయి. వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చిన పది ఎడ్లబండ్లు పోటీల్లో పాల్గొన్నాయి. పోటీలను తిలకించేందుకు ప్రజలు భారీ ఎత్తున తరలివచ్చారు. పోటీల్లో మంచిర్యాల జిల్లా మందమర్రి మండలం అచ్చులాపూర్ గ్రామానికి చెందిన కొట్లపెల్లి సాగర్ ప్రథమ విజేతగా నిలిచి దాతరాపల్లె గ్రామానికి చెందిన కొక్కుల పద్మ-జలేందర్ దంపతులు అందించిన పావు తులం బంగారంను కైవసం చేసుకున్నారు. మండలంలోని తిర్మలాపూర్ (పీడీ) గ్రామానికి చెందిన షేక్ బాషమియా రెండో విజేతగా నిలిచి రాపల్లె గ్రామానికి చెందిన దాత ఎక్కల్‌దేవి పద్మ-మల్లయ్య యాదవ్ అందించిన 10 తులాల వెండిని గెలుచుకోగా, మూడో విజేతగా కరీంనగర్ జిల్లా రామడుగు మండలం గోపాల్‌రావుపేట గ్రామానికి చెందిన జాడి కిట్టు నిలవగా దాత ఎడ్ల మల్లారెడ్డి అందించిన 5 తులాల వెండిని గెలుచు కున్నారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ జాతర సందర్భంగా ప్రజలకు ఉత్సాహం, ఉల్లాసం కలిగించేందుకు పోటీలు నిర్వహించామని తెలిపారు. ప్రజలు భారీ ఎత్తున తరలివచ్చారని ఈ సందర్భంగా తెలిపారు. కార్యక్రమంలో మాజీ ప్రజా ప్రతినిధులు నల్ల శ్యామ్, మారంపల్లి బాబు, కొక్కుల భూమయ్య, గండ్ర సత్యంరావు, ఆలయ కమిటీ చైర్మన్ గండ్ర రామారావు, వైస్ చైర్మన్ సత్తయ్య, మల్లేశం, నాయకులు మారంపల్లి మల్లయ్య, కోలా శ్రీనివాస్, కొక్కుల శ్రీనివాస్, గంగాధర్, శేఖర్, కోలా రాములు, తదితరులు పాల్గొన్నారు.


రాపల్లెలో ఎడ్లబండ్ల పోటీలను ప్రారంభిస్తున్న నాయకులు

వీణవంక తహసీల్దార్ సస్పెన్షన్

వీణవంక, మార్చి 8: వీణవంక మండలంలో తహసీల్దార్‌గా పని చేస్తున్న తిరుమల్‌రావును సస్పెండ్ చేస్తూ కలెక్టర్ పమేలా సత్పతి శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. వీణవంక మండల కేంద్రానికి చెందిన రామిడి శివప్రియ అమెరికాలో ఉంటారు. ఆమె పేరుపై ఉన్న 16 గుంటల భూమిని ధరణి ఆపరేటర్ అరుణ్ ముగ్గురు వ్యక్తుల పేరుపై అక్రమంగా పట్టా చేశాడు. ఆ సమయంలో తహసీల్దార్ తిరుమల్‌రావు ఎన్నికల విధుల్లో ఉన్నారు. ధరణి ఆపరేటర్ అరుణ్ తహసీల్దార్ డిజిటల్ కీని ఉపయోగించి ఈ అక్రమ పట్టా చేశాడు. ఈ విషయం తెలుసుకున్న తిరుమల్‌రావు పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఈ విషయం కలెక్టర్ దృష్టికి వెళ్లడంతో ఆమె విచారణ జరిపించి విదేశాల్లో ఉన్న మహిళకు సంబంధించి భూమిని ఇతరులకు పట్టా చేసేటప్పుడు కనీస నిబంధనలు పాటించలేదని, విధుల్లో నిర్లక్ష్యంగా వ్యవహరించినందుకు తహసీల్దార్‌ను విధుల నుంచి సస్పెండ్ చేశారు.

నేటి నుంచి మెడికల్ రిప్రజెంటేటివ్స్ రాష్ట్ర మహాసభలు



మాట్లాడుతున్న మెడికల్ రిప్రజెంటేటివ్స్ యూనియన్ నాయకులు

సుభాష్‌నగర్, మార్చి 8: తెలంగాణ మెడికల్ అండ్ సేల్స్ రిప్రజెంటేటివ్స్ యూనియన్ 5వ రాష్ట్ర మహాసభలను నిర్వహిస్తున్నామని యూనియన్ రాష్ట్ర కార్యదర్శి రాజుభట్ తెలిపారు. శుక్రవారం నగరంలోని ఓ హోటల్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రజల సంక్షేమం కోసం అన్ని రకాల మందులు, వైద్య పరికరాలపై జీఎస్టీ తొలగించాలని, ఆన్‌లైన్‌లో మందుల అమ్మకాలను నిషేదించాలని, అన్నారు. ప్రభుత్వం ఫార్మ, వ్యాక్సిన్ సంస్థలను పునరుద్ధరించాలని, ఫార్మ రంగంలో అనైతిక కార్యక్రమాలను అరికట్టాలని, యూసీపీఎంపీ కోడ్‌ను అమలు చేయాలని వివిధ రూపాల్లో నిరసన కార్యక్రమాలు చేపట్టామని తెలిపారు. మెడికల్ అండ్ సేల్స్ రిప్రజంటేటివ్స్ కోసం ఏర్పాటు చేయబడిన సేల్స్ ప్రమోషన్ ఎంప్లాయిస్ యాక్ట్ 1976ని పరిరక్షించాలని, అన్ని ఫార్మా కంపెనీలు పారం ఏ లో అపాయింట్‌మెంట్ లెటర్ ఇవ్వాలన్నారు. కేంద్ర ప్రభుత్వం తమకు పని విధానాలను రూపొందించాలని కోరారు. సమావేశంలో సీఐటీయూ తెలంగాణ ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్, కార్యదర్శి వెంకటేశ్, జాతీయ సహాయ ప్రధాన కార్యదర్శి కె సునీల్‌కుమార్, రాష్ట్ర అధ్యక్షుడు సిహెచ్ భానుకిరణ్, ఉపాధ్యక్షుడు జి విద్యాసాగర్, సహాయ ప్రధాన కార్యదర్శి, జాతీయ కౌన్సిల్ మెంబర్ ఎ నాగేశ్వర్‌రావు, కోశాధికారి దుర్గాప్రసాద్, కార్యదర్శులు కె ఐల య్య, సిహెచ్ శ్రీధర్, ఎ సదానందచారి, సయ్యద్ సిద్దిఖీ, ముకుంద్‌కులకర్ణి, పి ము రళి, పీవీఎస్‌ప్రసాద్, రాష్ట్ర కమిటీ సభ్యుడు గుండా శ్రీనివాస్, జిల్లా అధ్యక్షుడు నరసింహారెడ్డి, అంజయ్య, ఉపాధ్యక్షుడు పి నరేందర్, శ్రవణ్ కుమార్, సహాయ కార్యదర్శులు కె సంపత్‌రెడ్డి, కె రమేశ్, కోశాధికారి కె వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

పోలీసు కస్టడీకి నందెల్లి మహిపాల్

కరీంనగర్ క్రైం, మార్చి 8: భూకబ్జాకు సంబంధించిన కేసులో అరెస్టు అయి కరీంనగర్ జిల్లా జైలులో ఉన్న ఉమ్మడి జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ అధ్యక్షుడు నందెల్లి మహిపాల్‌ను శుక్రవారం కరీంనగర్ రూరల్ పోలీసులు కస్టడీకి తీసుకున్నారు. మహిపాల్‌పై నమోదైన కేసులో మరింత లోతుగా విచారణ జరిపేందుకు అనుమతివ్వాలని పోలీసులు కోర్టులో పిటిషన్ వేయగా 24 గంటల పోలీసు కస్టడీకి అనుమతించింది. దీంతో ఉదయం 11 గంటలకు మహిపాల్‌ను కస్టడీకి తీసుకుని కరీంనగర్ రూరల్ ఠాణాకు తరలించి విచారణ జరుపుతున్నారు.

రేపు ఉమ్మడి జిల్లాస్థాయి చదరంగ పోటీలు

కరీంనగర్ స్పోర్ట్స్, మార్చి8: అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆదివారం జిల్లా కేంద్రంలోని జీనియస్ చదరంగ అకాడమీలో ఉమ్మడి జిల్లాస్థాయి చదరంగ పోటీలను నిర్వహించనున్నామని జీనియస్ చదరంగ అకాడమీ కోచ్ కంకటి అనిల్‌కుమార్ తెలిపారు. ముగ్గురు విజేతలకు రూ.5వేల చొప్పున నగదు బహుమతి, పది మందికి ప్రత్యేక బహుమతులు ఉంటాయని తెలిపారు.

వర్గీకరణ పోరాటం అంతిమ దశకు చేరుకుంది

- మన లక్ష్యానికి అండగా ఉన్నవారికే మద్దతు - ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణమాదిగ



మాట్లాడుతున్న ఎమ్మార్పీస్ జాతీయ అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ

సుభాష్‌నగర్, మార్చి 8: ఎస్సీ వర్గీకరణకు 29 సంవత్సరాలుగా జరుగుతున్న పోరాటం అంతిమ దశకు చేరుకుందని, తమ లక్ష్యాలకు అండగా ఉన్నవారికే మద్దతుగా ఉండాలని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణమాదిగ అన్నారు. కరీంనగర్ జిల్లా కేంద్రంలోని ఓ ఫంక్షన్‌హాలులో శుక్రవారం ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ అనుబంధ సంఘాల కరీంనగర్ పార్లమెంట్ సదస్సును నిర్వహించారు. ఈ సదస్సుకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గడిచిన పదేళ్లలో మాదిగలకు అన్ని రంగాల్లో అన్యాయం జరిగిందన్నారు. బీజేపీ మినహా దేశంలో అన్ని రాజకీయ పార్టీలు మాదిగలను మోసం చేశాయని చెప్పారు. 2004లో వర్గీకరణ విషయాన్ని కొట్టివేయడంలో కాంగ్రెస్ పార్టీతో పాటు కొంత మంది కుట్రలు చేశారని ఆరోపిం చారు. ఎస్సీ వర్గీకరణకు బీజేపీ ముందడుగు వేసిందన్నారు. ఎస్సీ వర్గీకరణ చేసే పార్టీలకు మనం అండగా ఉండాలని పిలుపునిచ్చారు. సదస్సులో ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు బెజ్జంకి అనిల్‌తోపాటు ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ, ఎం ఈఎఫ్, ఎంఎస్ఎఫ్ నాయకులు ఇంజం వెంకటస్వామి, తుంగ ఆంజనేయులు, దండు అంజ య్య, కనకం అంజిబాబు, ఎలగందుల భిక్షపతి, రుద్రరాపు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

అంజన్నను దర్శించుకున్న ప్రముఖులు

మల్యాల, మార్చి 8: కొండగట్టు ఆంజనేయస్వామిని శుక్రవారం సిరిసిల్ల జిల్లా వేములవాడ సబ్ కోర్టు సీనియర్ సివిల్ జడ్జి రవీందర్, బాహుబలి సినిమా డైరెక్టర్ రాజమౌళి తండ్రి, సినీ రచయిత విజయేంద్రప్రసాద్ వేర్వేరు గా దర్శించుకున్నారు. స్వామి వారి సన్నిధిలో ప్రత్యేక పూజలు చేసిన అనం తరం ఆలయ అధికారులు, అర్చకులు ఘనంగా సత్కరించారు. ఏఎస్సై చిలుక శ్రీనివాస్ తదితరులు ఉన్నారు

రేపు రాష్ట్ర బేస్‌బాల్ జట్ల ఎంపిక పోటీలు

కరీంనగర్ స్పోర్ట్స్, మార్చి 8: జిల్లా బేస్ బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం తెలంగాణ జూనియర్స్ బేస్ బాల్ జట్ల రాష్ట్రస్థాయి ఎంపిక పోటీలను జిల్లా కేంద్రంలోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ స్టేడియంలో నిర్వహించనున్నట్లు జిల్లా అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు చల్ల హరిశంకర్, మహ్మద్ యూనిస్ పాషా తెలిపారు. బాలబాలికల విభాగంలో నిర్వహించనున్న ఈ ఎంపిక పోటీలకు రాష్ట్రంలోని 33 జిల్లాల నుంచి 330 మంది క్రీడాకారులు పాల్గొంటారని పేర్కొన్నారు. ఈ పోటీల్లో ప్రతిభచాటే క్రీడాకారులను పంజాబ్‌లో జరగనున్న జాతీయస్థాయి జూనియర్ బేస్‌బాల్ పోటీల్లో పాల్గొనే తెలంగాణ రాష్ట్ర జట్టుకు ఎంపిక చేయనున్నామని ఈ సందర్భంగా తెలిపారు.

తాట్లవాయిలో యువకుడి దారుణ హత్య

- దుండగులు బలమైన ఆయుధంతో చంపి.. బావిలో పడేసినట్లు అనుమానం

రాయికల్, ఫిబ్రవరి 8: రాయికల్ మండలంలోని తాట్లవాయిలో శుక్రవారం దారుణం జరిగింది. గ్రామానికి చెందిన నాగెల్లి సురేష్(24) అనే యువకుడిని గుర్తు తెలియని దుండగులు బలమైన ఆయుధంతో దారుణంగా హతమార్చి వ్యవసాయ బావిలో పడేసి వెళ్లినట్లు కుటుంబ సభ్యులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ఈ నెల 7న ఉదయం పొలానికి వెళ్తున్నానంటూ ఇంట్లోంచి బయటకు వెళ్లిన సురేష్ శుక్రవారం బావిలో శవమయ్యాడని కుటుంబీకులు రోదిస్తూ తెలిపారు. ఇంట్లోంచి పొలానికి వెళ్తున్నానని చెప్పి వెళ్లిన సురేష్ రాత్రి అయినా ఇంటికి రాకపోవడంతో అతని కుటుంబసభ్యులు, బంధువులు శుక్రవారం పొలం వద్ద వెతికారు. బావి సమీపంలో మృతుని ద్విచక్ర వాహనం, చెప్పులు లభించాయి. దీంతో కంగారుపడిన బంధువులు పోలీసులకు సమాచారం ఇచ్చి బావి చుట్టూ గాలించగా బావి వద్ద రక్తపు మరకలు కనబడటంతో బావిలో ఉన్న నీటిని మోటార్ల ద్వారా తొలగించగా మృతదేహం లభించింది. గుర్తు తెలియని దుండగులు సురేష్‌ను బలమైన ఆయుదంతో తలపై దాడి చేసి చంపి అతని వ్యవసాయ బావిలోనే పడవేసి ఉంటారని భావిస్తున్నారు. మృతుని తల్లిదండ్రులకు ముగ్గురు సంతానం కాగా, సురేష్ చిన్నవాడు. బావిలో నుంచి శవాన్ని బయటకు తీయగా మృతుని శరీరంపై చాలా చోట్ల గాయాలు ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆస్పత్రికి పంపి తల్లి లక్ష్మి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి విచారణ జరుపుతున్నట్లు ఎస్సై అజయ్ తెలిపారు. కాగా పూర్తి స్థాయి విచారణ జరిపి హత్య వివరాలు వెలికితీయాలని గ్రామస్థులు కోరుతున్నారు. సంఘటనా స్థలం వద్ద డాగ్ స్క్వాడ్‌తో తనిఖీ చేయించారు. సంఘటనా స్థలాన్ని జగిత్యాల డీఎస్పీ రఘుచందర్, సీఐ ఆరిఫ్ అలీ ఖాన్, ఎస్సై అజయ్‌లు సందర్శించారు. హత్య వ్యవహారంపై క్షేత్ర స్థాయిలో విచారణ జరుపుతున్నట్లు తెలిపారు.


సురేష్(ఫైల్)


డాగ్ స్క్వాడ్‌తో తనిఖీ చేస్తున్న పోలీసులు

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

కళ్యాణ్‌నగర్, మార్చి 8: విద్యుత్ ఉపకేంద్రాల్లో మరమ్మతుల దృష్ట్యా శనివారం ఉదయం 8గంటల నుంచి మధ్యాహ్నం 1గంట వరకు రాంమందిర్, జనగామ గౌతమినగర్, పీజీ సెంటర్, అల్లూరు విద్యుత్ ఉప కేంద్రాల పరిధిలో విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు గోదావరిఖని ఏడీఈ అడిచర్ల శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు. 33కేవీ లైన్లపై ఉన్న చెట్లకొమ్మలను తొలగించడం, ఉపకేంద్రంలో మరమ్మతుల దృష్ట్యా విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని, దీనికి వినియోగదారులు సహకరించాలని కోరారు.

పెద్దపల్లి రూరల్ : మండలంలోని నిట్టూరు, నిమ్మనపల్లి, పెద్దబొంకూరు, పెద్దకల్వల గ్రామాల్లో శనివారం విద్యుత్ మరమ్మత్తుల దృష్ట్యా ఉదయం 9గంటల నుంచి మధ్యాహ్నం 1 వరకు విద్యుత్ సరఫరాలో అంతరా యం ఏర్పడుతుందని విద్యుత్ శాఖ సహాయక డివిజనల్ ఇంజనీర్ సత్యనారాయణ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. అలాగే రాగినేడు సబ్ స్టేషన్ పరిధిలోని రాగినేడు, కనగర్తి, కాపులపల్లి, అందుగులపల్లి, బ్రాహ్మణపల్లి, కుర్మపల్లి గ్రామాల్లో ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని విద్యుత్ అధికారులు ప్రకటనలో తెలిపారు. విద్యుత్ వినియోగదారులు సహకరించాలని కోరారు.

ధర్మారం : ధర్మారం మండలం ధర్మారం, మల్లాపూర్, కొత్తూర్ సబ్‌స్టేషన్‌ల పరిధిలో నేడు శనివారం విద్యుత్ సరఫరాలో అంతరాయం కల్గుతుందని ట్రాన్స్ కో ఏఈ ఖాశీం ఒక ప్రకటనలో తెలిపారు. మూడు సబ్‌స్టేషన్‌ల్లో మరమ్మత్తుల దృష్ట్యా ఉదయం నుంచి 9గంటల నుంచి మధ్యాహ్నం 12గంటల వరకు విద్యుత్‌ను నిలిపివేస్తున్నట్టు అయన తెలిపారు. వినియోగదారులు సహకరించగలరి అయన కోరారు.

జూలపల్లి : మండల కేంద్రంలోని సబ్‌స్టేషన్, కాచాపూర్ గ్రామాల విద్యుత్ సబ్ స్టేషన్‌ల పరిధిలో గల గ్రామాలలో శుక్రవారం ఉదయం 9గంటల నుంచి 12గంటల వరకు విద్యుత్ సరపరాను నిలిపివేస్తున్నట్లు అధికారులు తెలిపారు. విద్యుత్ సబ్‌స్టేషన్‌లలో మరమ్మతుల దృష్ట్యా విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు, వినియోగదారులు సహకరించాలని కోరారు.

ఎలిగేడు : ఎలిగేడు, లోకపేట్ 33/11 కేవి సబ్‌స్టేషన్ పరిధిలోని గ్రామాల్లో రెండో శనివారం మరమ్మతుల దృష్ట్యా ఉదయం 9నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు అంతరాయం ఏర్పడుతుందని విద్యుత్ ఏఈ సంపత్‌రెడ్డి తెలిపారు. సబ్‌స్టేషన్ పరిధిలోని గ్రామాల వినియోగదారులు సహకరించాలని ఆయన కోరారు.

మేరుసంఘం ఆధ్వర్యంలో ఉత్సవాలు

పెద్దపల్లి కల్చరల్, మార్చి 8 : ప్రతి ఏడాది శివరాత్రి రోజు నిర్వహించినట్లే శుక్రవారం జిల్లా కేంద్రంలోని అన్ని దేవాలయాల్లో మేరుకుల సంఘం ఆధ్వర్యంలో అభిషేకాలు, పూజలు నిర్వహించారు. కులదైవం అయిన శంకర్ దాసమయ్య పేరు మీద ముత్యాల పోచమ్మ గుడి వద్ద ప్రత్యేక పూజతో ప్రారంభించి శివాలయం మీదుగా శోభాయాత్ర నిర్వహించారు. పెద్దపల్లి మేరు కుల సభ్యులు పాల్గొన్నారు.

భక్తులకు అసౌకర్యాలు కలుగకుండా ఏర్పాట్లు : సీపీ

జైపూర్, మార్చి 8 : వేలాల మల్లికార్జున స్వామి జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా అన్ని ప్రభుత్వ శాఖల అధికారుల సమన్వంతో ఏర్పాట్లు చేశామని రామగుండం పోలీస్ కమిషనర్ శ్రీనివాస్ పేర్కొన్నారు. శుక్రవారం రాత్రి వేలాల మల్లికార్జున స్వామిని మంచిర్యాల డీసీపీ అశోక్‌కుమార్, జైపూర్ ఏసీపీ వెంకటేశ్వర్లుతో కలిసి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. సీపీ మాట్లాడుతూ జాతరకు వచ్చిన భక్తులు బోనాలు వండి దీపాలు వెలిగించడం జరుగుతుందని, చుట్టు ఎండిన గడ్డి, ఆకులు ఉన్నాయని, అనుకొని ప్రమాదాలు జరిగే అవకాశాలు న్నందున జాగారం చేసే భక్తులు దీపాలను గమనిస్తూ ఉండాలని సూచించారు. భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా బారీకేడ్లు ఏర్పాటు చేసి వరుస పద్ధతిలో అనుమతిస్తున్నామన్నారు. శ్రీరాంపూర్ సీఐ బన్సీలాల్, ఎస్ఐ ఉపేందర్‌లున్నారు.

వేసవిలో తాగునీటి సమస్య తలెత్తకుండా చర్యలు

- మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు



శ్రీభిక్షేశ్వరాలయంలో ప్రత్యేక పూజలు చేస్తున్న మంత్రి శ్రీధర్‌బాబు

మంథని, మార్చి 8: రానున్న వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకొని గ్రామాల్లో సాగు, తాగునీటి సమస్య తలెత్తకుండా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నదని మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్‌బాబు వెల్లడించారు. మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని స్థానిక శ్రీభిక్షేశ్వరాలయంలో, శ్రీఓంకారేశ్వరాలయంలో, టీసీ కట్ట శ్రీహనుమాన్ ఆలయాల్లో మంత్రి శ్రీధర్‌బాబు శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ.. మహిళా దినోత్సవం సందర్భంగా మహిళా సాధికారతను పెంచేలా.. వారి హక్కులను కాపాడేలా రెండు, మూడు రోజుల్లో ప్రభుత్వం తరఫున మహిళలకు శుభవార్త చెబుతామన్నారు. తెలంగాణ రాష్ట్ర, మంథని నియోజకవర్గ ప్రజలపై పరమశివుడి చల్లని చూపు ఉండాలని, ప్రజలంతా సుభిక్షంగా సుఖఃసంతోషాలతో ఉండాలని ఆ దేవుడిని మనసారా వేడుకున్నామన్నారు. గత సెప్టెంబరు, అక్టోబర్ నెలల్లో సరిపడా వర్షాలు కురియకపోవడంతో భూగర్భ జలాల్లో నీళ్లు తగి పోవడంతో పాటు ప్రాజెక్టుల్లో సైతం నీరు లేదన్నారు. ఈకారణంగా రానున్న వేసవి కాలంలో తాగునీటి సమస్య తలెత్త అవకాశాలు ఉన్నాయని, తాగునీటి సమస్యల తలెత్తకుండా ఉండేందుకు సీఎం రేవంత్‌రెడ్డి, తాము, తమ ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నదన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టులో అంతర్భాగమైన మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల విషయంలో నేషనల్ డ్యామ్ సేఫ్టీ అధికారుల బృందం, నిపుణుల సూచనల మేరకే తమ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ప్రకటించిన ఆరు గ్యారెంటీలను వంద శాతం అమలు చేయడంతో పాటు మరిన్ని పథకాలను ప్రజలకు చేర్చే విధంగా తాము కృషి చేస్తున్నామని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో ఎంపీపీ కొండ శంకర్, పీఏసీఎస్ చైర్మన్ కొత్త శ్రీనివాస్, నేతలు శశిభూషన్‌కాచే, శ్రీరాంభట్ల శ్రీనివాస్-సంతోషిణీ, కౌన్సిలర్లు పెండ్రి రమాదేవి-సురేష్‌రెడ్డి, చొప్పకట్ల హన్మంతు, తోట్ల తిరుపతియాదవ్, ఐలి ప్రసాద్, పేరవేన లింగయ్యయాదవ్, పోలు శివలు పాల్గొన్నారు.

ఘనంగా మహిళా దినోత్సవం



కేక్ కట్ చేస్తున్న సీపీఐ నాయకురాళ్లు



మహిళా కార్మికులకు స్వీట్ బాక్సులు అందజేస్తున్న జీఎం శ్రీనివాస్

కళ్యాణ్‌నగర్, మార్చి 8: మహిళలకు 33శాతం రిజర్వేషన్ కల్పించాలని జాతీయ మహిళా సమాఖ్య జిల్లా కార్యదర్శి మడికొండ ఓదమ్మ, కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా గోదావరిఖని భాస్కర్‌రావు భవన్‌లో కేక్‌కట్ చేసి మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆడది అంటే అబల కాదని సబల అని నిరూపించుకోవాలని, మహిళా హక్కుల పోరాటాలకు స్ఫూర్తిని నింపేదే మహిళా దినోత్సవం అని అన్నారు. మహిళా హక్కుల కోసం దేశంలో అనేక మంది వీర మహిళలు పోరాటం చేశారన్నారు. దేశంలో రోజు రోజుకు మహిళలపై హత్యలు, అత్యాచారాలు పెరుగుతన్నా, చట్టాలను అమలు చేయడంలో రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయన్నారు. మహిళలకు పటిష్టమైన భద్రత తీసుకువచ్చి వారి హక్కును కాపాడాలని, కార్పొరేట్ కంపెనీలు మహిళలను విలాస వస్తువులుగా చూపి చేస్తున్నటువంటి ప్రకటనలపై చర్యలు తీసుకోవాలని, ఆంక్షలు విధించాలని డిమాండ్ చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు చిత్తశుద్ధి ఉంటే 33శాతం రిజర్వేషన్ వెంటనే అమలు చేయాలని, మహిళలు స్వశక్తిగా వ్యాపారాలు చేసుకునేందుకు రూ.10లక్షల రుణాన్ని ఎలాంటి సెక్యూరిటీ లేకుండా ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎఫ్ఐడబ్ల్యూ నగర అధ్యక్షకార్యదర్శులు కలవేని విజయలక్ష్మి, ఆకాల రమణ, లక్ష్మి, రాజమ్మ, సీపీఐ నగర కార్యదర్శి కనకరాజు, నాయకులు గోశిక మోహన్, తాళ్లపల్లి మల్లయ్య, మార్కపురి సూర్య, సురేందర్, జయపాల్‌రెడ్డి, కనకరాజు పాల్గొన్నారు.

అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం ఆర్జీ-1 జీఎం చింతల శ్రీనివాస్ సివిల్ డిపార్ట్‌మెంట్‌లో పని చేస్తున్న మహిళా కార్మికులకు స్వీట్ బాక్సులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళా దినోత్సవ వేడుకల వెనుక చారిత్రాత్మకమైన సంఘటన ఉందని, 1975లో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఐక్యరాజ్యసమితి అధికారికంగా నిర్వహించడం ప్రారంభించిందని, ప్రతి ఏటా ఏదో ఒక ఇతివృత్తి ఈ దినోత్సవాన్ని నిర్వహిస్తుందని, గతాన్ని వేడుక చేసుకోవడం, భవిష్యత్‌కు ప్రణాళికలు రచించుకోవడం అని అన్నారు. ప్రతి మహిళ కష్టపడి ఉన్నత స్థానాలు అధిరోహించాలని, పురుషులతో సమానంగా మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తున్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో అధికారులు రాంమోహన్, నాగేశ్వర్‌రావు, అంజనేయప్రసాద్, ప్రభాకర్, వసంత్‌కుమార్, రాంచందర్, ప్రసాద్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

యైటింక్లయిన్‌కాలనీ : అంతర్జాతీయ శ్రామిక మహిళా పోరాట దినోత్సవాన్ని పురస్కరిం చుకుని శనివారం పీఓడబ్లు ఆధ్వర్యంలో కాలనీలో ర్యాలీ జరిగింది. ఈసందర్భంగా పీఓడబ్లు జిల్లా నాయకురాలు బుచ్చమ్మ మాట్లాడారు. పురుషులతో సమానంగా కార్మిక సంఘాల్లో మహిళలకు అవకాశాలు కల్పించాలని, మహిళా కార్మికుల శ్రమ దోపిడీ, పని స్థలాల్లో కనీస సదుపాయాలు, ఉద్యోగ భద్రల కోసం సంఘటిత పోరాటాలు అవసరమని పేర్కొన్నారు. కేంద్రంలోని ఎన్‌డీఏ ప్రభుత్వం మతరాజకీయాలకు పాల్పడుతున్నదని, పితృస్వామ్య భావజాలంతో పనిచేసే మోదీ సర్కార్‌ను గద్దె దించి మహిళా శక్తిని చాటాలని ఆమె పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో పద్మ, కవిత, మంజుల, వసంత, భవాని, రమ, రాజేశ్వరి పాల్గొన్నారు.

కోల్‌సిటీటౌన్ : అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా శుక్రవారం గోదావరిఖని కోదండ రామాలయంలోని నృత్యఖని ఆర్ట్ అకాడమీ నిర్వాహకురాలు గుమ్మడి ఉజ్వల ఆధ్వర్యంలో తల్లి నీకు వందనం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారుల తల్లులకు పాద పూజ చేసి ఆశీర్వాదాలు తీసుకున్నారు. అనంతరం చిన్నారులు చేసిన నృత్యాలు అలరించాయి.

పాలకుర్తి : మండలం పరిధిలోని పలు గ్రామాల్లో శుక్రవారం మహిళ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఫ్యుట్నార్ గ్లోబల్ పాఠశాలలో ఉపాధ్యాయురాళ్లు కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంటు బుర్ర సత్యంగౌడ్, ప్రిన్సిపాల్ సతీష్ తదితరులు పాల్గొన్నారు.

11న అప్రెంటిస్‌షిప్ మేళా

పెద్దపల్లి కల్చరల్, మార్చి 8: ఐటీఐలో 11న ప్రధానమంత్రి నేషనల్ అప్రెంటిస్‌షిప్ మేళా నిర్వహిస్తున్నామని, ఆసక్తి గల అభ్యర్థులు సద్వినియోగం చేసుకోవాలని ఐటీఐ కళాశాల ప్రిన్సిపాల్ నరసింహాచారి ఒక ప్రకటనలో తెలిపారు. మినిస్ట్రీ ఆఫ్ స్కిల్ డెవలప్‌మెంట్ అండ్ ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ ఆధ్వర్యంలో ఉదయం 9.30 గంటలకు పెద్దపల్లిలోని ప్రభుత్వ ఐటీఐ నందు అప్రెంటిషిప్ మేళా నిర్వహిస్తున్నామన్నారు. ఈ మేళాకు హైదరాబాద్, కరీంనగర్ నుంచి పలు కంపెనీలు హాజరవుతున్నాయని తెలిపారు. ఐటీఐ పాసైన అభ్యర్థులు, పాస్ అయి అప్రెంటిస్‌షిప్ రాని అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

గ్రూప్స్ శిక్షణకు దరఖాస్తు గడువు పొడిగింపు

పెద్దపల్లి కల్చరల్, మార్చి 8: స్టడీ సర్కిల్ ఆధ్వర్యంలో అందించే ఉచిత గ్రూప్ శిక్షణ కొరకు దరఖాస్తు గడువు ఈనెల 12 వరకు పొడిగించినట్లు కరీంనగర్ బీసీ స్టడీ సర్కిల్ సంచాలకులు డాక్టర్ రవికుమార్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. కరీంనగర్ బీసీ స్టడీ సర్కిల్‌లో శిక్షణ కోసం డిగ్రీ అర్హత కలిగిన ఉమ్మడి కరీంనగర్, పెద్దపల్లి, జగిత్యాల జిల్లాలకు చెందిన నిరుద్యోగ యువతీ, యువకులు నేరుగా వచ్చి మార్చి 12 లోగా దరఖాస్తు చేసుకోవాలన్నారు. వివరాలకు ఫోన్‌నంబర్ 0878 2268686లో సంప్రదించాలని తెలిపారు.

కుట్టు మిషన్ అందజేత

కమాన్‌పూర్, మార్చి8: అంతర్జాతీయ మహిళ దినోత్సవాన్ని పురస్కరించుకొని కమాన్‌పూర్ ఆఫ్ లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని నిరుపేద కుటుంబానికి చెందిన దేవరకొండ సత్యమ్మకు లైన్స్ క్లబ్ అధ్యక్షులు రామకృష్ణారెడ్డి ఆర్థిక సహాయంతో లైన్స్ క్లబ్ సభ్యులు కుట్టు మిషన్‌ను అందజేశారు. అలాగే జూలపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయ ఆవరణలో ఆశవర్కర్లను సన్మానించారు.ఈ కార్యక్రమంలో క్లబ్ ప్రధాన కార్యదర్శి నల్లవెల్లి శంకర్, కోశాధికారి విజయ్‌కుమార్, బొల్లపల్లి శంకర్‌గౌడ్, పిన్‌రెడ్డి కిషన్‌రెడ్డి, అనవేణి లక్ష్మీరాజం, బొజ్జ సాగర్ తదితరులు ఉన్నారు.

నేడు మెగా జాబ్ మేళా

పెద్దపల్లిటౌన్, మార్చి8:తెలంగాణ యువజన సర్వీసుల శాఖ ఆధ్వర్యంలో శనివారం ఉదయం 10 గంటలకు పెద్దపల్లిలోని నందన గార్డెన్‌లో మెగా జాబ్ మేళా నిన్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. 65 కంపెనీలు 5 వేల ఉద్యోగా అవకాశాలున్నట్లు పేర్కొన్నారు. నిరుద్యోగ యువతీయువకులు 18 ఏళ్ళ నుంచి 35 ఏళ్ళ వయస్సు గల 7 నుంచి పీజీ వరకు, డిప్లొమా, బీ ఫార్మసీ, ఎంఫార్మసీ, హోటల్ మేనేజ్‌మెంట్, డ్రైవర్, బీఈ, బీటెక్, ఎంటెక్, బీఎస్సీ, బీకాం, ఎంబీఏ, ఎంసీఏ, పోస్టు గ్రాడ్యుయేట్ ఉద్యోగాలు ఉన్నట్లు వివరించారు. పూర్తి వివరాల కోసం 8148141515, 6300610339 నంబర్లలో సంప్రదించాలని సూచించారు.

ఎన్నికల హామీలను నెరవేర్చుతాం



అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే విజయరమణారావు

ఎలిగేడు, మార్చి 8: కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల హామీలకు కట్టుబడి పని చేస్తుందని ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు అన్నారు. మండలంలోని పలు గ్రామాలలో అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు చేశారు. అనంతరం నర్సాపూర్, లాలపల్లి, ఎలిగేడు గ్రామాల్లో అంతర్జాతీయ మహిళ దినోత్సవంలో పాల్గొని కేక్ కట్ చేసి మహిళలకు శుభాకాంక్షలు తెలిపారు. మండల కేంద్రంలోని నానేస్తం చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్మించిన నానేస్తం సేవా భవనం ఉచిత డ్రైవింగ్ శిక్షణ శిబిరాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైస్ చైర్‌పర్సన్ రేణుక, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు రాజేశ్వర్‌రెడ్డి, మాజీ సర్పంచ్‌లు అర్షనపల్లి వెంకటేశ్వర్‌రావు,పర్శరాంగౌడ్, సింగిరెడ్డి రాజేశ్వర్‌రెడ్డి, కొరుకంటి వెంకటేశ్వర్‌రావు, బూర్ల సత్యం, గోపు లక్ష్మారెడ్డి, రంగు శ్రీనివాస్, దుగ్యాల సంతోష్‌రావు, పల్లెర్ల వెంకటేష్‌గౌడ్, నరహరి సుధాకర్‌రెడ్డి, పెద్దపల్లి దేవరాజ్, శ్రీనివాస్‌రెడ్డి, అమ్ముల రమేష్, పెద్ది కుమార్, కొండ తిరుపతి పాల్గొన్నారు.

సీసీ రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన

ఓదెల, మార్చి 8: మండలంలోని ఉప్పరపల్లిలో శుక్రవారం ఎమ్మెల్యే చింతకుంట విజయరమణరావు రూ.10 లక్షల వ్యయంతో నిర్మించనున్న సీసీ రోడ్డుకు శంకుస్థాపన చేశారు. అలాగే ప్రతి ఏడాది ఘనంగా నిర్వహించే శివగట్టు ఆలయాన్ని సందర్శించి పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు మూల ప్రేంసాగర్‌రెడ్డి , సింగిల్ విండో మాజీ చైర్మన్ గోపు నారాయణరెడ్డి, బైరి రవికుమార్ గౌడ్, విజేందర్‌రెడ్డి, మాజీ సర్పంచ్‌లు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

●ముత్తారం, మార్చి 8: మండలంలోని అడవిశ్రీరాంపూర్ గ్రామంలో ఐటీ పరిశ్రమలు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు మంజూరు చేసిన పలు సీసీ రోడ్లను శుక్రవారం కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు చొప్పరి సదానందం, మండల అధ్యక్షులు దొడ్డ బాలాజీలు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు మద్దెల రాజయ్య, మైనార్టీ సెల్ మండల అధ్యక్షుడు వాజిద్ పాష, గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు, మండల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

బీఎస్పీ సిద్ధాంతాలు నచ్చకే పార్టీ నుంచి వైదొలుగుతున్నా

-మాజీ జడ్పీటీసీ ఈర్ల కొమురయ్య

పెద్దపల్లిటౌన్, మార్చి8: బీఎస్పీ సిద్దాంతాలు నచ్చకనే ఆపార్టీ నుంచి వైదొలుగుతున్నట్లు మాజీ జడ్పీటీసీ ఈర్ల కొమురయ్య శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. అసెంబ్లీ ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీని వీడి బహుజనుల కోసం బీఎస్పీ పార్టీ అండగా ఉంటుందని బీఎస్పీతోనే బహుజన రాజ్యం వస్తుందని నమ్మి ఆ పార్టీలో చేరానన్నారు. ఇటీవల కాలంలో బీఎస్పీ విధివిధానాలను పక్కనపెట్టి పార్టీ నాయకత్వం ప్రవర్తిస్తున్న తీరుపై ఆవేదన చెంది బీఎస్పీకి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. రాబోయే రోజుల్లో భవిష్యత్తు కార్యాచరణ ప్రకటిస్తానని తెలిపారు.

షార్ట్ సర్క్యూట్‌తో రెండు షాపులు దగ్ధం

పెద్దపల్లిటౌన్, మార్చి 8: పట్టణంలోని జెండా చౌరస్తాలో శుక్రవారం ఉదయం షార్ట్ సర్క్యూట్‌తో శారధ షాపింగ్ కాంప్లెక్స్‌లో ఉన్న రెండు షాపులు దగ్ధమయ్యాయి. శ్రీ సూర్య సెల్‌షాపులో మొదట మంటలు చెలరేగి పక్కనే ఉన్న ఆర్ఆర్ పూజ సామగ్రి దుకాణంలో మంటలు వ్యాపించాయి. విషయం తెలుసుకొన్న సీఐ, క్రిష్ణ ఎస్సైలు, లక్ష్మణ్‌రావు, మల్లేష్ ఘటన స్థలానికి చేరుకొని మంటలను ఆర్పే ప్రయత్నం చేసినప్పటికీ అదుపులోకి రాకపోయేసరికి పెద్దపల్లి, మంథని, రామగుండం నుంచి ఫైర్ ఇంజన్‌లను పిలిపించి మంటలు ఆర్పే చర్యలు చేపట్టారు. ఎక్స్‌కావేటర్లతో షెటర్లను పగుల గొట్టి మంటలను పూర్తి స్థాయిలో అదుపులోకి తీసుకువచ్చారు. అప్పటికే షాపులో ఉన్న ఆస్తి 80 శాతం మంటలకు ఆహుతి అయింది. ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు జరిగిన ఘటనను పరిశీలించి విషాదం వ్యక్తం చేశారు. బాధితులకు ప్రభుత్వం నుంచి నష్టపరిహారం అందేలా చూస్తామని హామీ ఇచ్చారు. షాపు ప్రారంభోత్సవం రోజే ఇలా జరగడం దురదృష్టకరమన్నారు.

'కేసీఆర్ ఉద్యమకారులను విస్మరించారు'

ఓదెల, మార్చి 8: రాష్ట్ర ఏర్పాటులో కీలకంగా మారిన ఉద్యమకారులను కేసీఆర్ విస్మరించాలని చెన్నూరు ఎమ్మెల్యే గడ్డం వివేక్ విమర్శించారు. శుక్రవారం శివరాత్రి పర్వదినాన ఎమ్మెల్యే గడ్డం వివేక్ కుటుంబ సమేతంగా మల్లికార్జునస్వామిని దర్శించుకున్నారు. ఆలయంలో ప్రదక్షణలు నిర్వహించిన వివేక్ కుటుంబ సభ్యులు గర్భ గుడిలో అర్చనలు, అభిషేకాలు చేశారు. అలాగే ఈవో సదయ్య వివేక్ కుటుంబాన్ని సన్మానించి జ్ఞాపికను అందజేశారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ ప్రత్యేక రాష్ట్రం అవతరణ కోసం ఎంతో మంది తమ జీవితాలను త్యాగం చేశారన్నారు. యువత ఉద్యోగాలు, ఉపాధి కోల్పోయారని వీరిని ఆదుకోవాల్సిన కేసీఆర్ ప్రభుత్వం మోసం చేసిందన్నారు. ఉద్యమకారులను ఆదుకోవడానికి సీఎం రేవంత్‌రెడ్డి సిద్ధంగా ఉన్నారని, వారి కోసం ప్రత్యేక పథకం అమలు చేస్తారన్నారు. అనంతరం నాంసానిపల్లిలో అంబేద్కర్ విగ్రహం నిర్మించాలని గ్రామ దళిత యువకులు వివేక్‌కు వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటి చైర్మన్ మేకల మల్లేషం, ధర్మకర్తలు, కాంగ్రెస్ నాయకులు గుండేటి ఐలయ్య, అల్లం సతీష్, గాజుల శివశంకర్‌తో పాటు పలువురు పాల్గొన్నారు.



బొగ్గు ఉత్పత్తి లక్ష్యాల సాధనకు కృషి చేయాలి

ఆర్జీ-3 జీఎం సుధాకర్‌రావు



సమావేశంలో మాట్లాడుతున్న ఆర్జీ-3 జీఎం సుధాకర్‌రావు

రామగిరి, మార్చి 8: సింగరేణి నిర్దేశిత బొగ్గు ఉత్పత్తి లక్ష్యాల సాధనకు కృషి చేయాలని ఆర్జీ-3 జీఎం సుధాకర్‌రావు అన్నారు. శుక్రవారం జీఎం కార్యాలయంలో అధికారులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలను సాధించుకొని బొగ్గు రవాణాపై అదే దృష్టి సారించాల్సిందిగా అధికారులకు సూచించారు. ఆర్థిక సంవత్సరానికి మరిన్ని కొంత కాలమే గడువు ఉందని సమష్టి కృషితో ముందుకు వెళ్లాలని సూచించారు. సింగరేణి నిర్దేశించిన ఉత్పత్తితోపాటు డివిజన్‌లలో ఓసీపీ-1,2లలో ఉత్పత్తి, ఉత్పాదకత, రవాణా, ఓబీ లక్ష్యాల అంశాలపై చర్చించారు. సమావేశంలో అధికారులు ఎలీషా, శ్రీనివాసులు, రఘుపతి, రాధాకృష్ణ, వెంకటరమణ, చంద్రశేఖర్, కర్ణ, పద్మరాజు, ఐలయ్య, రవీందర్‌రెడ్డి, శ్రీనివాస్, నాగరాజు, ఉదయ్‌హరిజన్, రామారావు, సత్యనారయణ, నాగేశ్వర్‌రావు, లక్ష్మినారయణ, వివిధ విభాగల అధికారులు పాల్గొన్నారు.

సైబర్ సెక్యూరిటీపై అవగాహన సదస్సు

రామగిరి, మార్చి 8: సైబర్ సెక్యూరిటీపై సీఎస్‌సీవోఏ క్లబ్‌లో శుక్రవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆర్జీ-3,ఏపీఏ జీఎంలు సుధాకర్‌రావు, వెంకటేశ్వర్లు ముఖ్యఅతిథిలుగా హాజరయ్యారు. సైబర్ సెక్యూరిటీ హైజిన్‌పై ఐటీ విభాగం డీజీఎం శ్రీనివాస్‌రావు సైబర్ అంశాలతో పాటు జరుగుతున్న మోసాలపై అవగాహన కల్పించారు. సమావేశంలో అధికారులు ఏలిషా, సీతారామం, రఘుపతి, శ్రీనివాసులు, వెంకటరమణ, రమేశ్, చంద్రశేఖర్, కర్ణ, రవీందర్‌రెడ్డి, రాజేశ్వరి, వివిధ గనుల అధికారులు పాల్గొన్నారు.

జైపూర్ థర్మల్ విద్యుత్ కేంద్రానికి జాతీయ స్థాయి అవార్డు

- అభినందనలు తెలిపిన సీఎండీ బలరాంనాయక్



అవార్డు అందుకుంటున్న జైపూర్ విద్యుత్ కేంద్రం అధికారులు

గోదావరిఖని, మార్చి 8: మంచిర్యాల జిల్లా జైపూర్ సింగరేణి థర్మల్ విద్యుత్ కేంద్రంకు జాతీయ స్థాయి వాటర్ ఎఫిషియంట్ యూనిట్ అవార్డు అందుకుంది. జాతీయ స్థాయిలో థర్మల్ విద్యుత్ కేంద్రంలో సింగరేణి విద్యుత్ కేంద్రం అత్యల్పంగా నీటి వియోగించినందుకు గాను ఈ అవార్డు లభించింది. గురువారం రాత్రి ఢిల్లీలో కౌన్సిల్ ఆఫ్ ఎన్విరో ఎక్సలెన్స్ ఆధ్వర్యంలో ఈ అవార్డును సింగరేణి విద్యుత్ కేంద్రం అధికారులు చంద్రలింగం, ఎల్‌జేవీ సుబ్బారావు అందుకున్నారు. జాతీయ స్థాయిలో 500 మెగావాట్ల పైబడిన సామర్థ్యం గల సుమారు 150 ప్రభుత్వ, ప్రైవేట్ విద్యుత్ కేంద్రాల్లో సింగరేణికి ఈ అవార్డు లభించింది. ఈ థర్మల్ విద్యుత్ కేంద్రాల్లో ఒక గంట సమయంలో ఒక మెగావాట్ విద్యుత్ ఉత్పత్తికి గరిష్ఠంగా 3ఘనపు మీటర్ల నీటిని వినియోగించడాన్ని ఒక ప్రమాణికంగా సెంట్రల్ ఎలక్ట్రిసిటీ వారు సూచిస్తారని, సాధారణంగా థర్మల్ విద్యుత్ కేంద్రాల్లో ఈ ప్రమాణాన్ని దాటే నీటి వినియోగం ఉంటుందని, సింగరేణి విద్యుత్ థర్మల్ కేంద్రం 2.8ఘనపు మీటర్ల నీటి వినియోగంతోనే ఒక గంట సమయంలో ఒక మెగావాట్ విద్యుత్ ఉత్పత్తి చేస్తుంది. అతి తక్కువ నీటిని వినియోగించడం కోసం సింగరేణి థర్మల్ విద్యుత్ కేంద్రం వినూత్నమైన సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగిస్తుందని, హైడ్రోబిన్ సిస్టం వినియోగించడం వల్ల నీటి వినియోగం తక్కువగా ఉంటుందని, జీరో లిక్విడ్ డిశ్చార్జి వ్యవస్థలను కూడా నిర్వహించడం వల్ల ప్లాంట్‌లో వివిధ విభాగాల నుంచి బయటకు విడుదల అవుతున్న అపరిశుభ్రమైన నీటిని సైతం పూర్తిస్థాయిలో శుద్ధి చేస్తున్నట్టు పేర్కొన్నారు. అదే విధంగా ప్లాంట్‌లో ఉత్పత్తి అయ్యే ఫ్లైయాష్‌ను కూడా ఎప్పటికప్పుడు బయటకు రవాణా చేయడం వల్ల నీటిని పొదుపు చేయడం జరుగుతుందన్నారు. థర్మల్ విద్యుత్ కేంద్రంలో తీసుకుంటున్న పర్యావరణ హిత చర్యలకు ఇప్పటికే పలు జాతీయ స్థాయి అవార్డులు లభించాయి. రూ.696కోట్లతో ఫ్లూ గ్యాస్ డీసల్ఫరైజేషన్ అనే వ్యవస్థను కూడా ఏర్పాటు చేసినట్టు చెప్పారు. సింగరేణి థర్మల్ విద్యుత్ కేంద్రానికి బెస్ట్ నేషనల్ వాటర్ ఎఫిషియంట్ యూనిట్ అవార్డు రావడం పట్ల సింగరేణి సీఎండీ బలరాంనాయక్, డైరెక్టర్(ఈఅండ్ఎం) సత్యనారాయణ ఉద్యోగులకు అభినందనలు తెలిపారు.

వార్షిక ఉత్పత్తి లక్ష్యాలను సాధించాలి

- డైరెక్టర్(పా) ఎన్వీకే శ్రీనివాస్



ఓసీపీ-3 ప్రాజెక్టును పరిశీలిస్తున్న డైరెక్టర్(పా)

యైటింక్లయిన్‌కాలనీ, మార్చి 8: ఆర్జీ-2 ఏరియాకు నిర్దేశించిన వార్షిక లక్ష్యాలను సాధించేలా కృషి చేయాలని సింగరేణి డైరెక్టర్(పా, ఆపరేషన్స్) ఎన్వీకే శ్రీనివాస్ ఏరియా అధికారులకు సూచించారు. శనివారం ఆర్జీ-2 ఏరియాలో ఆయన పర్యటించారు. జీఎం ఆఫీస్‌లో ముఖ్య అధికారులతో సమావేశమయ్యారు. బొగ్గు ఉత్పత్తి, లక్ష్యసాధనపై చర్చించారు. ఓసీపీ-3 ప్రాజెక్టును సందర్శించిన డైరెక్టర్ శ్రీనివాస్ వ్యూపాయింట్ నుంచి ప్రాజెక్టు పని స్థలాలను పరిశీలించారు. రోజు వారి ఉత్పత్తి, రవాణా వివరాలను అడిగి తెలుసుకున్నారు. వార్షిక సంవత్సరం దగ్గర పడుతున్న క్రమంలో లక్ష్యాన్ని సాధించేందుకు ఆటంకాలు ఏర్పడకుండా జాగ్రత్త వహించాలని అధికారులకు సూచించారు. డైరెక్టర్(పా) వెంట జీఎం సూర్యనారాయణ, పీఓ మధుసూదన్, ఏరియా ఇంజనీర్ నరసింహారావు, ఎస్వోటూ జీఎం రవీందర్, ప్రాజెక్టు మేనేజర్ రమేష్, అధికారులు రాజేంద్రప్రసాద్, ధనుంజయ, మురళీకృష్ణ, సృజన్‌మెహ్రా, నర్సింగరావు, సురేష్‌బాబు ఉన్నారు.

ఉపాధి శిక్షణతో ఆర్థికాభివృద్ధి సాధించాలి

- ఏపీఏ జీఎం వెంకటేశ్వర్లు

రామగిరి, మార్చి 8: సింగరేణి కల్పించిన ఉపాధి శిక్షణతో ఆర్థికాభివృద్ధి సాధించాలని ఏపీఏ జీఎం వెంకటేశ్వర్లు అన్నారు. సింగరేణి సేవా ఆధ్వర్యంలో కల్పించిన ఉచిత ఉపాధీ వృత్తి శిక్షణ తరగతుల ముగింపు కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా శిక్షణ పూర్తి చేసుకున్న మహిళలకు సర్టిఫికేట్స్‌ను అందజేశారు. ఈ కార్యక్రమంలో అధికారులు సీతారామం, భైద్య, మల్లన్న, వైద్యులు ఎ.ఆర్. రెడ్డి, విజయ, బ్యాంక్ ఏజీఎం జైప్రకాశ్, నాయకులు ఎంఆర్‌సీ రెడ్డి, కొట రవీందర్‌రెడ్డి, కె.వి.కె ప్రిన్సిపాల్ శ్రీనివాస్, మహిళలు పాల్గొన్నారు.

ఎక్స్‌టర్నల్ అభ్యర్థులకు ముగిసిన శిక్షణ తరగతులు

యైటింక్లయిన్‌కాలనీ, మార్చి 8: కొత్తగా జూనియర్ అసిస్టెంట్లుగా ఎంపికైన ఉద్యోగులకు ఐదు రోజుల పాటు ఎంవీటీసీలో జరిగిన శిక్షణా తరగతులు శనివారంతో ముగిశాయి. ఈ ముగింపు కార్యక్రమంలో ఆర్జీ-2 ఎస్వోటూ జీఎం బచ్చ రవీందర్ మాట్లాడారు. శిక్షణ తరగతుల్లో నేర్చుకున్న విషయాలు విధి నిర్వహణలో ఎంతో ఉపయోగపడతాయని, చిత్తశుద్ధితో పనిచేసి సంస్థ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంవీటీసీ మేనేజర్ రంగారెడ్డి, స్టోర్స్ ఈఈ వరప్రసాద్‌రావు, శిక్షణ ఫ్యాకల్టీతో పాటు రామగుండం రీజియన్, భూపాలపల్లి ఏరియాలకు చెందిన జూనియర్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.



సర్టిఫికెట్లు అందిస్తున్న ఏపీఏ జీఎం వెంకటేశ్వర్లు